# బంధం

-చెన్ను సుశీలారామం

తెల్లవారుఝామున ఐదుగంటలకు అలారం మోతవిని హడావుడిగా లేచింది పార్వతమ్మ. పక్కన పడుకున్న మనవడు కదలడంతో వాడ్ని మెల్లగా జోకొట్టి పక్కబట్టలు తడిసి ఉండడం చూసి అవి మార్చి తడిసిన బట్టలు పట్టుకుని మెల్లగా ఇవతలకొచ్చింది.

గబగబా కాలకృత్యాలు తీర్చుకుని స్నానం కానిచ్చి దేవుని దగ్గర దీపం పెట్టేసరికి పాలపేకెట్లు వచ్చాయి. పాలు స్టౌమీద పెట్టేసి పక్క స్టౌమీద ఇడ్లీ కుక్కర్ పెట్టింది. ఇంతలో మనవడి ఏడుపు విని అటు వెళ్లేసరికి వాడు పాక్కుంటూ మంచం చివరికొచ్చేసి ఉన్నాడు.

క్షణకాలం గుండె దడదడలాడింది ఆమెకు. ఒక్కడుగులో వెళ్లి వాడ్ని అందుకుంది. వాడు పక్కంతా పాడు చేసేసాడు. వాడ్ని అలాగే బాత్రూంలోకి తీసుకెళ్లి శుభ్రం చేసి తీసుకొచ్చేసరికి పొయ్యి మీద పాలు పొంగిపోయి, స్టౌ ఆరిపోయి ఇల్లంతా గేస్ వాసన వచ్చేస్తోంది. గబుక్కున వెళ్లి స్టౌ ఆర్పి మనవడ్ని చంకనేసుకుని వాడికి పాలు కలపబోయింది.

వాడు చేతిమీద ఒక్కటి కొట్టేసరికి చేతిలో పాల గ్లాసు కిందపడి పాలన్నీ ఒలికిపోయాయి. వాడ్ని ఎత్తుకుని పాలు కలపడం కుదిరేపని కాదని, వాడ్ని హాల్లో కూర్చోబెట్టి, ఆట బొమ్మలు వాడి ముందు పెట్టి వంట గదిలోకి వెళ్లింది. పాలు కలిపి చల్లారబెట్టి సీసాలో పోస్తుండగా కెవ్వుమన్నాడు పిల్లాడు. పార్వతమ్మ వెళ్లి చూసేసరికి అప్పుడే గది తలుపులు తెరుచుకుని పరుగులాంటి నడకతో వచ్చి కొడుకును ఎత్తుకుంది భారతి. ఆట బొమ్మ నోట్లో పెట్టుకోబోతుండగా గట్టిగా తగలడంతో పెదవి చిట్లి రక్తం కారింది.

"ఏంటమ్మా! పిల్లాడ్నిలా వదిలేసావ్? చూడు ఎలా దెబ్బ తగిలించుకున్నాడో. ఊరుకో నాన్నా... వూరుకోరా" కొడుకును సముదాయించ చూస్తోంది భారతి.

"ఇప్పుడేనమ్మా వీడ్నిక్కడ వదిలి పాలు కలిపి తెద్దామని వంటగదిలోకి వెళ్లాను."

"అబ్బబ్బ...ఏంటీ గోల? ప్రశాంతంగా పడుకోడానిక్కూడా వీలుపడ్డంలేదీ కొంపలో. రాత్రి పొద్దుపోయి వచ్చానుకదా. ఓ అరగంటపాటు ఎక్కువసేపు పడుకుని లేద్దామంటే చేపల మార్కెట్‌లా రణగొణ ధ్వని చేస్తున్నారు. ఏయ్ భారతీ! ఏంటే బాబు గాడి నోట్లోంచి రక్తం వస్తోంది? ఛ...ఛ ఇంట్లో ఇద్దరు ఆడవాళ్ళున్నారు. ఒక చంటిబిడ్డను చూసుకోలేకపోతున్నారు. నీకసలు బుద్ధుంతా భారతీ. వాడు చూడు ఎలా ఏడుస్తున్నాడో? పిల్లాడ్ని సముదాయించడం కూడా చాతకాదు. వెధవ పెంపకం... అలా పెరిగొచ్చావ్" భార్యని చీవాట్లేస్తూనే టవల్ పట్టుకుని బాత్రూమ్‌లోకి నడిచాడు భాస్కర్.

"చూడమ్మా! నీమూలంగా నీ అల్లుడితో నేను చీవాట్లు తినాల్సి వచ్చింది. ఇదిగో ముందు వీడి ఏడుపు ఆపించి పాలు పట్టు. నేను త్వరగా రెడీ కావాలి. రోజూకంటే అరగంట ముందే బేంక్‌కి వెళ్లిపోవాలి. టిఫిన్ రెడీ అయ్యిందా లేదా? ఓ గంట ముందు లేస్తే పనులు త్వరగా అవుతాయి. అయునా, నేనూ బయటకెళ్లిపోయాక నీకంతా ఖాళీయేకదమ్మా. అప్పుడు నువ్వు కావాల్సినంత రెస్టు తీసుకుంటున్నావు. సర్లే నీతో మాట్లాడుతూ వుంటే కుదరదుగానీ పిల్లాడ్ని జాగ్రత్తగా చూసుకో" కొడుకుని తల్లికి అప్పగించి అక్కడ్నుంచి కదిలింది భారతి.

మొహం చిన్నబుచ్చుకుంది పార్వతమ్మ. రోజూ వింటున్న మాటలే అయినా మనస్సు చివుక్కుమంటూనే వుంటుంది ఆమెకు.

టిఫిన్, కాఫీ ఇచ్చి అల్లుడ్ని, కూతుర్ని బయటకి పంపేసరికి ఎంతో అలసటగా అనిపించింది పార్వతమ్మకు.

మనవడికి స్నానం కానిచ్చి వాడ్ని నిద్ర పుచ్చి మళ్లీ వంటగదిలోకి జొరబడింది.

సరిగ్గా పదకొండు గంట[ల]కి భాస్కర్‌కి, భారతిలకు భోజన[ం] [తీసుకె]ళ్ళడానికి మనిషొస్తాడు. ఏ చి[న్న]... వడు లేచిపోతాడని రైస్ కుక్కర్లో వండడం మొదలుపెట్టిందామె. కేరి[యర్] సర్ది అప్పగించి తలుపులు మూసి కా[సేపు] వాలుద్దామని పడుకునేసరికి సైరన్‌లా [...] పిల్లాడు లేచాడు.

ఎంతసేపు ఒళ్ళో పెట్టుకుని ఆడించినా వా[డి] ఏడుపు మానకపోయేసరికి లేచి నిలబడి భుజాన్నే త్తుకుని జోకొడుతూ అటూ ఇటూ తిరగసాగింది పార్వతమ్మ. ఎత్తు బాగా మరిగిన పిల్లాడు ఠక్కున నోరు మూసుకుని మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు. వాడ్ని పడుకోబెట్టి ప్రొద్దుట తడిపిపెట్టిన పిల్లాడి పక్క బట్టలన్నీ ఉతికి డెట్టాల్లో వేసి ఆరేసింది.

అల్లుడు, కూతురు విడిచిన బట్టలు బాత్రూం లోంచి తెచ్చి ఉతికింది. ఒకటిన్నర దాటుతుండగా భోజనానికి కూర్చుని అన్నం కలిపి రెండు ముద్దలు నోట్లో పెట్టిందో లేదో పిల్లాడు లేచాడు. చెయ్యి కడుక్కుని వాడికి అన్నం కలిపి గోరుముద్దలు తినిపించసాగింది.

ఓ గంట వాడితో తిప్పలు పడితే కొద్దిగా అన్నం తిన్నాడు. వాడికి మంచినీళ్ళు పట్టించి మూతి తుడిచి కిందకు దించి వదిలేసిన అన్నం పళ్లెం ముందు కూర్చుంది పార్వతమ్మ. వాడు తినని స్తేగా? పాక్కుంటూ వచ్చి అమ్మమ్మ కాళ్లకు చుట్టుకుపోతున్నాడు.

ఇంతలో కాలింగ్‌బెల్ మ్రోగడంతో వాడ్ని చంకన వేసుకుని ఎంగిలి చెయ్యి కడుక్కుని వెళ్లి తలుపు తెరిచేసరికి పక్కింటి సరస్వతమ్మ నిలబడింది.

"రా సరస్వతమ్మా! లోపలికిరా"


"ఏం చేస్తున్నావు పార్వతమ్మా? నువ్వు నిద్రపోతుంటే వచ్చి చెడగొట్టలేదుకదా? ఏంటి నీ మనవడింక చంకలోనే ఉన్నాడు. పడుకోలేదేంటీ రోజు? అదేంటి డైనింగ్ టేబుల్ మీద అన్నం పళ్లెం వుంది? అంటే నీ భోజనం ఇంకా అవలేదా?"

"లేదు సరస్వతమ్మా! వీడు మెలకువగా వుంటే ఏ పనీ చేయనివ్వడు. ఎందుకోగానీ ఈరోజు వీడు ఆదమరచి నిద్రపోవడంలేదు."

"ఇప్పుడు టైమెంతో తెలుసా? మూడుగంటలు కావస్తోంది. నా భోజనం అయి కాసేపు కునుకు తీసి టీ కూడా తాగి వచ్చాను. ఏంటిది పార్వతమ్మా... ఈ వయసులో టైం ప్రకారం తినకపోతే ఎలా? నీ ఆరోగ్యం పాడవదూ? వాడ్ని ఇలా ఇచ్చి నువ్వు భోజనం చేయి" పిల్లాడ్ని చేతుల్లోకి తీసుకుంది సరస్వతమ్మ.

పార్వతమ్మ భోజనం కానిచ్చి వచ్చి

**పా**వనమూర్తి
క్కుని ఉన్నాయి.
ఆశగా ఎదురుచు
పాల ముల్లు వేగ
అతను సిటీలో
యాల వ
మనిషి
వార



కూర్చుంది.

"ఏంటి పార్వతమ్మా కబుర్లు? మనిషివి నీరసంగా కనిపిస్తున్నావు? ఒంట్లో నలతగా వుందా?'' ఆప్యాయంగా అడిగింది సరస్వతమ్మ.

"అబ్బే అదేంలేదు. నాకేంటి నేను గుండ్రాయిలా ఉన్నాను. ఏదో కాస్త ఈమధ్య ఒళ్ళు తిరుగుతున్నట్లుగా ఉంటుంది అంతే.''

"ఐతే డాక్టర్‌కి చూపించుకోలేదా? ఒళ్ళు తిరుగుతోందని నీ కూతురికి చెప్పలేదా?''

"ఈమాత్రం దానికి ఏం చెప్పను సరస్వతమ్మా? వాళ్లసలే బయట పనులు, సమస్యలతో సతమతమైపోతున్నారు'' సర్ది చెప్పింది పార్వతమ్మ.

"ఇది మరీ బాగుంది. సవాలక్ష పన్లు, సమస్యలు ఉండవచ్చు. అవి అక్కడే వదిలెయ్యాలి గానీ ఇంటి గురించి, ఇంట్లో వున్నవాళ్ల గురించి పట్టించుకోకపోతే ఎలా? ఏవైనా పార్వతమ్మా ఈ వయసులో వచ్చే ఎలాంటి అనారోగ్యాన్నయినాసరే తేలిగ్గా వదిలేయకూడదు. వెంటనే అమ్మాయ్‌కి చెప్పి డాక్టర్‌కి చూపించమను. ఇంతకీ నేనొచ్చిన పనేమిటంటే సాయంత్రం అమ్మవారి గుళ్ళో తిరుప్పావై చదవడం మొదలు పెడుతున్నారట. ఈ సంక్రాంతి పండుగ మాసమంతా కనకదుర్గ అమ్మవారి గుడిలో తిరప్పావై చదువుతారు. నేను వెళ్తాను.

నువ్వు వస్తావని అడుగుదామని వచ్చాను. సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభించి ఎనిమిదింటివరకు చదువుతారట. నువ్వు విన్లేదుగానీ ఆ ఆలయ పూజారి రంగస్వామిగారు తిరుప్పావైగానీ, భగవద్గీతగానీ, యోగ ప్రసంగాలుగానీ చదివి అర్థం చెబుతుంటే వినేవాళ్ల చెవుల్లో అమృతం చిలికినట్టు వుంటుందనుకో. భారతి ఆరు గంటలకల్లా ఇంటికి వచ్చేస్తుంది కనుక నువ్వు నాతో రావచ్చు. నువ్వు రెడీగా ఉండు. నేను బయలుదేరేటప్పుడు పిలుస్తాను''

"అలాగే సరస్వతమ్మా! నేను పెందలాడే వంట పని ముగించి రెడీగా ఉంటాను. అమ్మాయి రాగానే పిల్లాడ్ని దానికి అప్పగించి నీతో వస్తాను.''

★★★

"అమ్మాయ్ భారతీ! తిరుప్పావై వినడానికి సరస్వతమ్మ అమ్మవారి గుడికి వెళ్తుందిట. తనతో నేనూ వెళ్లొస్తానే. వంట చేసేసాను. నేనొచ్చేదాకా నువ్వు కాస్త పిల్లాడిని చూసుకుంటే సరిపోతుంది.''

తల్లిని విసుగ్గా చూసింది భారతి.

"ఏంటమ్మా ఇది? ఉదయం వెళ్లి బేంక్‌లో గొడ్డుచాకిరీ చేసి ఇంటికొచ్చి కాసేపు రిలాక్స్ అవుదామంటే చంటాడ్ని నామీదకి వదిలి నువ్వు గుళ్ళు గోపురాలు తిరిగొస్తానంటావేంటి? ఇప్పుడు నువ్వు అక్కడికి వెళ్లి ఆ తిరుప్పావై వినకపోతే వచ్చే నష్టం ఏంటట? మీ అల్లుడు, నేను సరదాగా ఓ సినిమాకైనా వెళ్లగలుగుతున్నామా? వయసులో వున్న వాళ్లం మేమే ఇంటి పట్టున వుంటుంటే

నువ్వేంటమ్మా బైట తిరిగొస్తానంటావ్? పిల్లాడి చూసుకోవడం నావల్లకాదు. అంతగా అయితే వీడ్నీ నీతో తీసుకుపోయి ఇష్టమొచ్చినట్లు తిరిగిరా'' నిష్కర్షగా చెప్పిన కూతురి మాటలకు పార్వతమ్మ మనస్సు చివుక్కుమంది. మనసు చంపుకుని సరస్వతమ్మతో రానని చెప్పేసింది.

***

ఆ రోజు రాత్రంతా పిల్లాడికి మోషన్స్ పట్టుకున్నాయి. వాడితో పార్వతమ్మకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. తెల్లారేసరికి మనిషి బాగా నీరసపడిపోయి కళ్ళు తిరిగి పడిపోయింది. వీధి చివర్నవున్న డాక్టర్ని పిల్చుకొచ్చాడు భాస్కర్. పార్వతమ్మకు బిపి చెక్ చేసిన డాక్టర్ భారతిని గట్టిగా చీవాట్లేసాడు.

"ఏంటమ్మా ఇది? ఇంత బిపి వున్న మనిషి ఇలా తిరుగుతుందంటే నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇంతవరకూ బిపికి ఎలాంటి మందులు వాడలేదంటున్నారు. ఎందుకని? ఈ వయసులో రెగ్యులర్‌గా చెకప్ చేయిస్తూ మందులు వాడాలని తెలీదా?''

"ఎప్పుడూ మా అమ్మకు ఎలాంటి అనారోగ్యం లేదు డాక్టర్. రాత్రంతా మా అబ్బాయికి మోషన్స్ అవుతుండడంవల్ల నిద్రలేక ఇలా...'' నసుగుతూ చెప్పింది భారతి.

"ఏమ్మా! పగలంతా ఎంత పని చేయించుకున్నా రాత్రిళ్ళు ముసలాళ్లను వాడుకోకూడదమ్మా. వాళ్లకి కంటినిండా నిద్ర ఉండాలి. ఈవిడ చాలా వీక్‌గా ఉన్నారు. బలానికి మందులు రాసిస్తాను. ఎట్టి పరిస్థితుల్లోనూ బిపికి నేను రాసిచ్చిన మాత్రలు జాగ్రత్తగా, రెగ్యులర్‌గా వాడాలి. ఈవిడ్ని మంచం దిగకుండా కొంతకాలం జాగ్రత్తగా చూసుకోండి'' పార్వతమ్మకి ఇంజెక్షన్ ఇచ్చి మందులు రాసిచ్చి వెళ్లిపోయాడు డాక్టర్.

తల్లి మంచాన పడడంతో భారతికి అంతా అయోమయంగా, అగమ్యగోచరంగా ఉంది.

"ఇప్పుడెలాగండీ? వంటపని, పిల్లాడ్ని చూసుకోవడం నావల్లకాదు.''

"ఐతే నన్నేం చేయమంటావ్? నీ తిప్పలేవో నువ్వు పడు. నువ్వు నాకు వండి పెట్టినట్టేగానీ నేను బైట తినొస్తాలే'' భాస్కర్ బయటకు వెళ్లిపోయాడు.

ఆ రోజు ఇంట్లో వుండి ఇంట్లో పని, పిల్లాడ్ని చూసుకునేసరికి భారతికి తల ప్రాణం తోకకొచ్చినట్లయింది. ఆ రాత్రి భర్తతో ఆలోచించింది.

"ఏమండీ! ఇంట్లో పని, పిల్లాడ్ని చూసుకునేటట్టు ఎవరైనా పనిపిల్లను పెట్టుకుందామండీ. ఇంక మా అమ్మ వంటపని, ఇంటి పని చేస్తూ మన బాబుని చూసుకోలేదనిపిస్తోంది. ఏమంటారు?''

"నేనేమంటాను? ఐనా అనడానికి ఏముంది? రోజంతా ఇంటి దగ్గరుండే పనిమనిషిని పెట్టుకోవాలంటే కనీసం నెలకి వెయ్యి రూపాయలు జీతమివ్వాలి. ఓ ప్రక్కన మీ అమ్మను ఇంట్లో వుంచుకుని పోషిస్తున్నాం. ఇద్దరు మనుషుల్ని పోషించడమంటే మాటలనుకుంటున్నావా? ఇద్దరం ఉద్యోగాలు చేసుకుంటున్నాం కనుక ఈ ఫ్లాట్ కొనుక్కోగలిగాం. దాని గురించి మన శాలరీలో ఎంతో కట్ అయిపోతోంది. ఇది తీరిపోగానే కారు కొనుక్కుందామనుకుంటే ఇప్పుడు నెలకు వెయ్యి రూపాయలు అదనంగా ఖర్చు చూపిస్తున్నావు. సరే ఏం చేస్తాం ఖర్మ. తప్పుతుందా?''

***

మూడోనాటికల్లా ఇంట్లో ఉండి పిల్లాడ్ని చూసుకోవడానికి పనిపిల్లని పెట్టింది భారతి.

ఆ పిల్ల వచ్చాక పార్వతమ్మకు మరీ చికాకు ఎక్కువైపోయింది. పిల్లాడ్ని ఆడించడంపోయి వాడి బొమ్మలతో తను ఆడుకుంటూ, వాడ్ని పట్టించుకోకుండా వదిలేయడం, వాడ్ని చూస్తూ ఉండమని అప్పగించి కాసేపు పార్వతమ్మ నడుం వాలిస్తే చెయ్యి వాటంగల ఆ పిల్ల అన్నీ కాజేయడం, దొంగ తిళ్ళు తినడం మొదలెట్టింది.

దానికి వండి వార్చుతున్నదేగాక పోలీసుకుక్కలాగా ఆ పిల్లని కావలా కాయాలంటే పార్వతమ్మకు తలనొప్పిగా ఉంది.

"అందుకే ఇలాంటి వాళ్లు ఉంటారనే నేను ఇంట్లో ఉండే పనివాళ్లను పెట్టడానికి ఇష్టపడను. నువ్వేమో కూర్చుని ఆ పిల్లని చూసుకోవడానికి బాధపడిపోతున్నావు. మరి ఆ పిల్లని వుంచి దాన్ని కనిపెట్టుకుంటావో, నీ మనవడ్ని నువ్వే చూసుకుంటావో నీ ఇష్టం'' ఖచ్చితంగా చెప్పింది భారతి.

పార్వతమ్మకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేకుండా ఉంది. మనిషి బాగా డీలా పడిపోయింది.

ఏ పని చేయడానికి ఒంట్లో శక్తి, మనసులో ఉత్సాహం ఉండడంలేదు. అలాగని విశ్రాంతిగా ఉండడానికి మార్గం కనిపించడంలేదు.

ఆ రోజు తనను పలకరించడానికి వచ్చిన సరస్వతమ్మతో ఆ విషయమే

## సరిలేరు మనకెవ్వరూ!

భారతదేశపు వినియోగదారులకు ప్రపంచంలో మరెవ్వరూ సాటిరారుట. ఆన్‌లైన్ సర్వేలో ఇటీవల ఈ విషయం బయటపడింది. 'గతంలో మాదిరిగా ప్రతి చిన్న విషయానికి తల్లిదండ్రులపైన యువతరం ఆధారపడడం లేదు. ఉద్యోగం సంపాదించుకుని రెండు మూడేళ్లు గడిస్తే చాలు కోరింది కొనుక్కోవడం, అవసరం తీరా అనుభవించడం..ఇదీ ఇక్కడి వినియోగదారుల పరిస్థితి' అంటూ సర్వే వివరాలను బయటపెట్టారు సదరు సంస్థవారు. న్యూజిలాండ్, ఐర్లాండ్ వంటి దేశాలు భారతదేశం తరువాత స్థానాలను ఆక్రమించాయి వరుసగా.

## మందులకు ప్రత్యామ్నాయం

మహిళల్లో గర్భనిరోధానికి ఇక నుంచి పిల్స్ వాడనవసరం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇందుకోసం ఒక స్ప్రేను కొత్తగా రూపొందించారు. దీనిని వాడడం వల్ల ఇప్పటివరకూ తేలిందేమిటంటే గర్భం రాదనే. అయితే ఇది ఇంకా పరీక్ష దశలోనే ఉందండోయ్. ఈ స్ప్రేలో నెస్టోరిన్ ఉంటుంది. అని మాత్రమే ఇప్పటికి వెల్లడైన అంశం. పరిశోధనలు పూర్తయ్యాక దీని గుట్టు విప్పుతామని చెబుతున్నారు.

-శ్రీసాయిపల్లవి



చెప్పింది పార్వతమ్మ.

"ఇదిగో పార్వతమ్మా! నేనో విషయం చెబుతానుగానీ కోపగించుకోవు కదా?"

"అదేంటి సరస్వతమ్మా! నువ్వు నాకు ఆప్తురాలివి, నా శ్రేయోభిలాషివి. నువ్వు నా మంచినే కోరుకుంటావు. నీమీద నేను కోపగించుకుంటానా?"

"నీ ఈ పరిస్థితికి కారణం నూటికి నూరుపాళ్లూ నువ్వే. ఏంటలా చూస్తావు? నీ వయసు సైతం మర్చిపోయి ఎవరు నిన్నిక్కడ గాడిద చాకిరీ చేయమన్నారు? పిల్లల్ని కంటాం, వాళ్లని పెంచి పెద్ద చేసి ఓ దారికి తెస్తాం. ఎన్ని కష్టనష్టాలకు ఓర్చుకునైనా ఆ బాధ్యత మనది కనుక అది నెరవేర్చాలి. అంతేగానీ మన మనుమల బాధ్యత కూడా మన నెత్తినెందుకేయాలి? ఇంక మనకంటూ ఓ జీవితంలేదా? ఇష్టాయిష్టాలు, కోరికలుండవా? పుట్టింది మొదలు కాటికి పోయేవరకూ ఆడదానికి ఎవరో ఒకరి బాధ్యత మోస్తూ బ్రతకాల్సిందేనా?"

ఆమె మాటల్ని మధ్యలో అడ్డుకుంది పార్వతమ్మ.

"సరస్వతమ్మా! నీకంటే వున్నది ముగ్గురూ మగపిల్లలే. వాళ్ళు ముగ్గురూ నిన్ను బాధ్యతగా చూసుకుంటున్నారు. నువ్వు ఎవరి దగ్గర ఉండాలనుకుంటే వాళ్ల దగ్గరకెళ్లి ఇష్టమైనంత కాలం ఉండి వస్తుంటావు. కానీ నా పరిస్థితి అలా కాదు. వున్నది ఒక్కగానొక్క ఆడపిల్ల. తల్లిదండ్రుల బాధ్యత కూతురికి ఎందుకుంటుంది?"

"కూతురికి బాధ్యత లేదంటున్నావా? ఎందుకని? పార్వతమ్మా! అలాంటి అపోహ మనసులోంచి తొలగించు. ఆడపిల్ల ఏంటి, మగపిల్లాడేంటి? ఇద్దరూ కన్నవాళ్లను చూడాల్సిందే. ఈ కాలంలో ఆడ, మగ అన్న తేడా లేకుండా పెంచడంలేదూ!

ఏం నీ కూతురికి ఏం తక్కువ చేసావు నువ్వు? పిల్ల చిన్నతనంలో తండ్రిని పోగొట్టుకుంటే తల్లీదండ్రీ నువ్వే అయి బాధ్యతగా పెంచుకురాలేదా? మంచి చదువు చెప్పించి బేంక్ ఆఫీసర్‌ని చేయలేదూ?"

"నిజమే! కన్నబిడ్డ కనుక నా కూతురికి నామీద ప్రేమ వుంటుంది. కానీ పరాయి అమ్మ కన్నబిడ్డ అల్లుడికి నామీద అక్కర ఎందుకుంటుంది? అతను మంచివాడు కాబట్టేకదా నేను వాళ్ల దగ్గర ఉండగలుగుతున్నాను" కూతుర్ని, అల్లుడ్ని సమర్థించుకొచ్చింది పార్వతమ్మ.

"నువ్వు చెప్పింది వాస్తవమే. కూతురు-అల్లుడు, కొడుకు-కోడలు వాళ్ల మంచితనం మూలంగానే మనం వాళ్ల దగ్గర ఉండగలుగుతున్నాం. అంతేకాదు పార్వతమ్మా! మనదీ అని చెప్పుకునే మనకంటూ ఏదన్నా స్థిరాస్తి మన పేరున ఉంచుకోవాలి. దానికోసమైనా చచ్చినట్లు వాళ్ళు మనల్ని అభిమానంగా చూసుకుంటారు. అంటే అందరి పిల్లలూ ఈ కోవకు చెందుతారని అనను. నీ విషయమే తీసుకో. నువ్వు వున్నదంతా ఖర్చుపెట్టి నీ కూతుర్ని ఇంతదాన్ని చేసావు. మిగిలివున్న ఇంటిని కూడా ఎప్పుడో భారతి పేరున రాసావు. ఇప్పుడు నీ పరిస్థితి ఏంటి? ఇలా అంటున్నందుకు నామీద కోపగించుకోకేం? నీ కూతురింట్లో నీ స్థానం ఏమిటి? పనిమనిషి, వంటమనిషి, ఆయా... ఇలా ఎన్నో అవతారాలు ఎత్తుతున్నావు. ఒంట్లో బాగుండకపోయినా నాలుగురోజులు విశ్రాంతిగా ఉండడానికి సైతం వీలుపడ్డంలేదు. ఇదంతా నీకవసరమంటావా? కృష్ణా రామా అనుకుంటూ, గుళ్ళూ గోపురాలు తిరుగుతూ ప్రశాంతంగా ఉండాల్సిన ఈ వయసులో ఈ జంఝాటాలు నీకు తప్పడంలేదు. ఇదంతా స్వయంకృతమే పార్వతమ్మా. వున్నమాట నీ మొహాన అన్నందుకు నన్ను అపార్థం చేసుకోకేం. ఇంక నేను వెళ్తాను. గుడికి వెళ్లాలి. నీ ఆరోగ్యం జాగ్రత్త పార్వతమ్మా!"

సరస్వతమ్మ వెళ్లిపోయినా పార్వతమ్మ అలాగే కూర్చుని ఆలోచనల్లో మునిగిపోయింది.

***

ఆ రోజు నుండి వారం తిరిగేసరికల్లా పార్వతమ్మ ఇంట్లో కనిపించలేదు. ఆమె రాసిన లెటర్ మాత్రం వుంది.

"చిరంజీవి భారతికి. నేను వృద్ధాశ్రమంలో ఉండిపోవడానికి వెళ్లిపోతున్నాను. నన్ను తిరిగి ఇంటికి రప్పించడానికి మీరు ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దు. మానసికంగా, శారీరకంగా ఎంతో అలసిపోయి ఉన్నాను నేను. ఇప్పుడు నాకు ఎలాంటి బంధాలు, అనుబంధాలు లేవు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేను ఇంటికి రాను. నాలాంటివాళ్లను అక్కున చేర్చుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వృద్ధాశ్రమాలు ఉన్నాయి. నా శేషజీవితం ప్రశాంతంగా అక్కడ గడిపేస్తాను. ఇంతకాలం నన్ను పోషించినందుకు నీకూ, భాస్కర్‌కి నా ధన్యవాదాలు."

ఇట్లు

పార్వతమ్మ

✡

## సార్థకత



ఎంత సంపాదించినా మన సేవలు సమాజానికి ఉపయోగపడినప్పుడే సంపాదించిన దానికి సార్థకత లభిస్తుంది. సినిమాల్లో నటిస్తూ ఎప్పుడూ షూటింగ్‌లు అంటూ తిరగడం కంటే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో బాగుంటుందంటోంది భూమిక. ఈమధ్య ముంబైలో సంభవించిన వరదలకి సర్వం కోల్పోయిన వారికోసం ఏర్పాటు చేసిన సేవాకార్యక్రమాల్లో ఆమె ప్రముఖంగా పాల్గొంది. బాధిత కుటుంబాలకి ఆమె బియ్యం, ఇతర ఆహారపదార్థాల్ని పంచిపెట్టింది. హెలికాప్టర్‌లో తిరిగి అందర్నీ పరామర్శించేందుకు తనవంతు సాయం చేసింది.

